# ఆకుపచ్చని తెలంగాణగా అభివృద్ధి

- కేపీహెచ్‌బీ కాలనీలో దశాబ్ది పార్కు ప్రారంభం
- మొక్కలు నాటి కాపాడుకుందాం: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



బాలాజీనగర్ జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం గృహాలలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్, జడ్సీ మమత, డీసీ రవికుమార్, కార్పొరేటర్ శిరీషాబాబురావు, సీఐ సురేందర్‌గౌడ్ తదితరులు

కేపీహెచ్‌బీ కాలనీ, మియాపూర్, అల్లాపూర్, మూసాపేట, బాలానగర్ జూన్ 19 : భవిష్యత్ తరాలు భూమిపై మనుగడ సాగించాలంటే పర్యావరణాన్ని కాపాడుకోవాలని.. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటే ఉద్యమంలో భాగస్తులు కావాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా.. సోమవారం కూకట్‌పల్లి బాలాజీనగర్ డివిజన్‌లో చేపట్టిన హరితహారం కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ కుర్మయ్యగారి నవీన్‌కుమార్, కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ వి.మమత, కార్పొరేటర్ పగుడాల శిరీషాబాబురావు, కూకట్‌పల్లి సీఐ సురేందర్‌గౌడ్ పాల్గొని మొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమంలో డీసీ రవికుమార్, ఈఈ సత్యనారాయణ, డీఈ ఆనంద్, ఏఈ శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు పగుడాల బాబురావు, తూము శ్రవణ్‌కుమార్, స్థానిక నేతలున్నారు.

**తెలంగాణ దశాబ్ది పార్కు..**

కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్ ఎల్ఐజీ బ్లాకులలో నిరుపయోగంగా ఉన్న ఖాళీ స్థలాన్ని చిన్నారుల ఆట పరికరాలతో తెలంగాణ దశాబ్ది పార్కుగా తీర్చిదిద్దడం జరిగిందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లో రూ.3.50 కోట్లతో అభివృద్ధి చేసిన తెలంగాణ దశాబ్ది పార్కు, షెటిల్ కోర్టు, పార్కును ఎమ్మెల్యే కృష్ణారావు, జడ్సీ మమత, డీసీ రవికుమార్, కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావులు ప్రారంభించడంతో పాటు ఎంఐజీలలో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. పాఠశాల విద్యార్థులచే చేపట్టిన హరితహారం ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో ఈఈ సత్యనారాయణ, డీఈ ఆనంద్, ఏఈ సాయిప్రసాద్, డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కార్యదర్శి రాజేశ్, ఎస్.కె.మహబూబ్, జి.ఎల్.ఎన్.రెడ్డి, కట్టా నరసింగరావు, గఫూర్ తదితరులున్నారు.

**వృక్షాలు లేనిదే మనుగడ లేదు**

వృక్షాలు లేనిదే మానవుని మనుగడ లేదని అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా బేగం అన్నారు. అల్లాపూర్ డివిజన్ పరిధి బ్యాంకర్స్ కాలనీలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి హరితహారం 9వ విడతలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వీరారెడ్డి, పిల్లి తిరుపతి, జాహెద్ షరీఫ్ బాబా, జ్ఞానేశ్వర్, సంపత్‌రెడ్డి, కమ్మరిశ్రీనివాస్, మల్లేశ్, బద్రునాయక్, సంజీవరెడ్డి, రాము యాదవ్, యోగి రాజు, బ్రహ్మ, మనెమ్మ, లక్ష్మి, నజ్మ పాల్గొన్నారు.



కేపీహెచ్‌బీ కాలనీలో అభివృద్ధి చేసిన పార్కులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, జడ్సీ మమత, కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు, డీసీ రవికుమార్ తదితరులు



అల్లాపూర్‌లో మొక్క నాటుతున్న కార్పొరేటర్ సబీహాబేగం



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కూకట్‌పల్లి నల్లచెరువు పార్కులో మొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, స్థానిక నేతలు, కాలనీవాసులు తదితరులున్నారు.



కేపీహెచ్‌బీ కాలనీలోని విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారు. సబ్ స్టషన్ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమంలో ఏడీఈ అంబేద్కర్, విద్యుత్ ఉద్యోగులు ఉన్నారు.



వివేకానందనగర్ డివిజన్‌లో హరితహారంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు



ఆల్విన్ కాలనీ డివిజన్‌లో మొక్కకు నీళ్లు పోస్తున్న దొడ్ల రామకృష్ణ గౌడ్, పార్టీ నేతలు, మహిళలు



మైనార్టీ గురుకుల పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్క నాటుతున్న ప్రిన్సిపల్ డాక్టర్ కల్పన, సిబ్బంది



ఓల్డ్‌బోయిన్‌పల్లిలో హరితహారం కార్యక్రమంలో మొక్క నాటి నీరు పోస్తున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్



నవజీవన్‌నగర్‌లో హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి



జింకలవాడలో హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ సతీశ్‌గౌడ్

## గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం లభ్యం

బాలానగర్, జూన్ 19 : ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన బాలానగర్ పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. సీఐ కె.భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఐడీపీఎల్ ఎదురుగా గల అశ్విని హోమియో ప్రోడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పని చేసే నక్క బోయిన రాంబాబు రోజు మాదిరిగానే సోమవారం డ్యూటీకి వచ్చాడు. కాగా సాయంత్రం 4.30 గంటల సమయంలో అశ్విని హోమియో ప్రోడక్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ కంపనీ ఎదురుగా గల ఫుట్‌పాత్‌పై భిక్షాటన చేసే 35–40 ఏండ్ల వ్యక్తి పడి ఉన్నాడు. రాంబాబు అతడి దగ్గరకు వెళ్లి పరిశీలించగా అతడు మృతి చెంది ఉన్నాడు. వెంటనే బాలానగర్ పోలీసులకు సమాచారం అందించాడు. ఈ మేరకు బాలానగర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరకొని మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## సకల వసతులతో పశు వైద్యశాల



కూకట్‌పల్లిలో ప్రభుత్వ పశువైద్యశాల అభివృద్ధి పనుల శంకుస్థాపనలో ఎమ్మెల్యే కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్, కార్పొరేటర్ సత్యనారాయణ తదితరులు

కేపీహెచ్‌బీ కాలనీ, జూన్ 19 : కూకట్‌పల్లి ప్రభుత్వ పశు వైద్యశాలలో సకల వసతులుండేలా అభివృద్ధి చేస్తున్నట్లు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం కూకట్‌పల్లి గ్రామంలో రూ.20 లక్షలతో చేపట్టిన పశు వైద్యశాల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ కుర్మయ్యగారి నవీన్‌కుమార్, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూకట్‌పల్లిలో శిథిలావస్థ భవనంలో ప్రభుత్వ పశు వైద్యశాల కొనసాగేదని దానిని పూర్తిస్థాయిలో ఆధునీకరించేందుకు పాత భవనాన్ని కూల్చి కొత్త భవనాన్ని నిర్మించడం జరుగుతుందన్నారు. పశు వైద్యశాలలో అన్ని రకాల వసతులుండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సంతోష కార్యదర్శి ప్రభాకర్, స్థానిక నేతలున్నారు.

## నూతన పైప్‌లైన్ వేయాలని ఎమ్మెల్యేకు వినతి

మూసాపేట, జూన్19: మూసాపేట డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నూతన మంచినీటి పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ సోమవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రావణ్ మాట్లాడుతూ.. గతంలో వేసిన పైప్‌లైన్లు కావడంతో తరచూ పైప్‌లైన్లు లీకేజీతో సమస్య ఉత్పన్నమౌతున్నదని, దానిని పరిష్కరించే క్రమంలో రోడ్లు దెబ్బతింటున్నాయని, దానిని నివారించడానికి దాదాపు 3 కిలోమీటర్ల మేర నూతన పైప్‌లైన్లు వేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఆయనతో పాటు మాజీ కార్పొరేటర్ బాబురావు, ఖాజా ఉన్నారు.

### మలేషియన్ టౌన్‌షిప్ నార్త్ ఫేస్

## కాలనీ సొసైటీ అధ్యక్షుడిగా పున్నారావు

కేపీహెచ్‌బీ కాలనీ, జూన్ 19 : కేపీహెచ్‌బీ కాలనీలోని మలేషియన్ టౌన్‌షిప్ నార్త్ ఫేజ్ కాలనీ సొసైటీ అధ్యక్షుడుగా డి.పున్నారావు, ప్రధాన కార్యదర్శిగా కె.వేణుగోపాల్ లు ఎన్నికయ్యారు. ఆదివారం రాత్రి జరిగిన ఎన్నికల్లో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా డి.పున్నారావు, ప్రధాన కార్యదర్శిగా కె.వేణుగోపాల్, కోశాధికారిగా ఎస్.నాగేశ్వర్‌రావు, ఉపాధ్యక్షులుగా ఎస్.తిరుపతిరావు, జి.వి.కృష్ణారెడ్డి, సంయుక్త కార్యదర్శిగా పి.లక్ష్మీనారాయణ, సహ కోశాధికారిగా సీహెచ్.యువరాజు, కార్యవర్గ సభ్యుడుగా ఎం.అనీల్‌కుమార్ లు విజయం సాధించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. మలేషియన్ టౌన్‌షిప్ నార్త్ ఫేజ్‌లో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## జై భారత్ నగర్‌లో కార్పొరేటర్ పర్యటన



హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని జై భారత్‌నగర్‌లో కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు సోమవారం పర్యటించారు. త్వరలో కాలనీలో చేపట్టనున్న సీసీ రోడ్ వీధులను పరిశీలించి , స్థానికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజీవ్, మహదేవ్, పార్టీ నేతలు రాజేందర్,కాలనీ వాసులు సురేశ్, రామకృష్ణ, కుమారస్వామి, ప్రభాకర్, రాజు, శివరామకృష్ణ, సత్యం, పార్వతి, లీల పాల్గొన్నారు.

– మియాపూర్, జూన్ 19